# హనుమాన్‌చాలీసా

శ్రీ ఎమ్మెస్ రామారావుగారు గానం చేసిన హనుమాన్ చాలీసా ఇదిగో. ఎక్కడయినా తప్పులు కనపడితే సరిదిద్దమని విన్నపము.ఈ చాలీసా ఇక్కడ ప్రచురించటానికి ఎవరికి అయినా అభ్యంతరాలు ఉన్నా కూడా తెలియపర్చమని విన్నపము.





మాగంటి వంశీ మోహన్ www.maganti.org contact@maganti.org

హనుమానంజనా సూనుః - వాయుపుత్రో మహాబలః
రామేష్టః ఫల్గుణసఖః - పింగాక్షోఽమిత విక్రమః

ఉదధిక్రమణశ్చైవ సీతాశోక వినాశకః
లక్ష్మణప్రాణదాతా చ దశగ్రీవస్య దర్పః

ద్వాదశైతాని నామాని కపీంద్రస్య మహాత్మనః
తస్య మృత్యుభయం నాస్తి సర్వత్ర విజయీ భవేత్

1. శ్రీ హనుమాను గురుదేవు చరణములు - ఇహపర సాధక శరణములు
బుద్ధి హీనతను కలిగిన తనువులు - బుద్బుదములని తెలుపు సత్యములు

2. జయ హనుమంత జ్ఞాన గుణవందిత - జయ పండిత త్రిలోక పూజిత
రామదూత అతులిత బలధామ - అంజనీపుత్ర పవనసుతనామ

3. ఉదయభానుని మధురఫలమని - భావనలీల అమృతమును గ్రోలిన
కాంచన వర్ణ విరాజిత వేష - కుండల మండిత కుంచిత కేశ

4. రామ సుగ్రీవుల మైత్రిని గొలిపి - రాజపదవిని సుగ్రీవున నిలిపి
జానకీపతి ముద్రిక తోడ్కొని - జలధి లంఘించి లంక చేరుకొని

5. సూక్ష్మరూపమున సీతను జూచి – వికటరూపమున లంకను గాల్చి
భీమరూపమున అసురుల జంపిన – రామకార్యమును సఫలము జేసిన

6. సీత జాడ గని వచ్చిన నినుగని – శ్రీరఘువీరుడు కౌగిట నిను గొని
సహస్ర రీతుల నిను గొనియాడగ – కాగల కార్యము నీపై నిడగ

7. వానర సేనతో వారిధి దాటి – లంకేశునితో తలపడి పోరి
హోరుహోరున పోరు సాగిన – అసురసేనల వరుసన గూల్చిన

8. లక్ష్మణ మూర్ఛతో రాముడడలగ – సంజీవి దెచ్చిన ప్రాణప్రదాత
రామలక్ష్మణుల అస్త్రధాటికి – అసురవీరులు అస్తమించిరి

9. తిరుగులేని శ్రీరామబాణము – జరిపించెను రావణ సంహారము
ఇది . . . లేని ఆ లంకాపురమున – ఏలికగా విభీషణు జేసిన

10. సీతారాములు నగవుల గనిరి – ముల్లోకాల హారతులందిరి
అంతులేని ఆనందాశ్రువులే – అయోధ్యాపురి పొంగి పొరలె

11. సీతారాముల సుందరమందిరం – శ్రీకాంతు పదం నీ హృదయం
రామచరిత కర్ణామృతగాన – రామనామ రసామృత పాన

12. దుర్గమమగు ఏ కార్యమైనా – సుగమమే యగు నీ కృప జాలిన
కలుగు సుఖములు నిను శరణన్న – తొలగు భయములు నీ రక్షణ యున్న

13. రామద్వారపు కాపరివైన నీ – కట్టడి మీర బ్రహ్మాదుల తరమా
భూత పిశాచ శాకినీ ఢాకినీ – భయపడి పారు నీ నామజపము విని

14. ధ్వజ విరాజ వజ్ర శరీర! – భుజబలతేజ గదాధర!
ఈశ్వరాంశ సంభూత పవిత్ర! – కేసరిపుత్రా పావన గాత్ర!

15. సనకాదులు బ్రహ్మాది దేవతలు – శారద నారద ఆదిశేషులు
యమ కుబేర దిక్పాలురు కవులు – పులకితులైరి నీ కీర్తిగానమున

16. సోదర భరత సమానా యని – శ్రీరాముడు యెన్నిక గన్న హనుమా
సాధుల పాలిట ఇంద్రుడవన్నా – అసురుల పాలిట కాలుడవన్నా

17. అష్టసిద్ధి నవనిధులకు దాతగ – జానకి మాత దీవించెనుగా
రామరసామృత పానము జేసిన – మృత్యుంజయుడవై వెలసిన

18. నీ నామభజన శ్రీరామరంజన – జన్మజన్మాంతర దుఃఖభంజన
ఎచ్చటుండిన రఘువరదాసు – చివరకు రాముని చేరుట తెలుసు



మాగంటి వంశీ మోహన్ www.maganti.org contact@maganti.org

19. ఇతర చింతనలు మనసున మోతలు - స్థిరముగ మారుతి సేవలు సుఖములు
ఎందెందున శ్రీరామ కీర్తన - అందందున హనుమాను నర్తన

20. శ్రద్ధగ దీనిని ఆలకింపుమా - శుభమగు ఫలములు కలుగు సుమా
భక్తి మీరగ గానము సేయగ - ముక్తి కలుగు గౌరీశులు సాక్షిగ

21. తులసిజాత హనుమాను చాలీసా - తెలుగున సుళువుగ నలుగురు పాడగ
పలికిన సీతారాముని పలుకున - దోషములున్న మన్నింపుమన్న !

మంగళ హారతి గొను హనుమంత!
సీతారామలక్ష్మణ సమేత
నా అంతరాత్మ నిలుమో అనంత!
నీవే అంతా! శ్రీ హనుమంత!

Keywords: hanumAn chAlIsA, hanuman cAlIsA, SrI M.S.RAma Rao gari hanuman chalisa sAhityam, SrI hanumanta, mangaLahArati, ashTa siddhi, nava nidhi, dAta, SrI rAma, antarAtma, hanuman chAlisA in telugu